




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 15, జులై, 2025









# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇండస్ హాస్పిటల్ అధినేత ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి

ఖమ్మం వైద్య విభాగం సూర్య : ఇటీవల కాలంలో వర్షాలు భారీగా కురిశాయి. దీనివల్ల మురికి నీరు చేరి.. దోమలు ఎక్కువైపోయాయి. పైగా వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. ఇంతకీ సీజనల్ వ్యాధులంటే ఏమిటి? రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వస్తే ఏమి చేయాలో ఇప్పుడు డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి ఎండి జనరల్ మెడిసిన్ మాటల్లో తెలుసుకుందాం. వాతావరణం ఉన్నట్టుండి మారడంతో సీజనల్ వ్యాధులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చాలా మంది సీజనల్ జ్వరాలతో మంచం ఎక్కారు.

2లో



- ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుంది
- ప్రతిభ కలిగిన పిల్లలను సమాజానికి అందించడమే లక్ష్యంగా..
- చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదం ఫౌండేషన్ లక్ష్యం
- నాగారం ప్రభుత్వ పాఠశాలలకు రూ 50 వేలతో నోటు పుస్తకాల పంపిణీ, వంట షెడ్డు నిర్మాణం
- కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి

# చదువు సంస్కారాన్ని నేర్పుతుంది



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- సమాజంలో మనిషి మనుగడ కొనసాగాలంటే అది చదువుతోటే సాధ్యమని విలువలతో కూడిన చదువు వ్యక్తి యొక్క సంస్కారాన్ని నేర్పుతుందని, ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుందని అందుకు అనుగుణంగా అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి.. అనే నినాదంతో కొల్లి ఫౌండేషన్ సమాజంలో నిత్యం సహకారం అందిస్తూ ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అందుకు నిత్యం సిద్ధంగా ఉన్నామని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు.

2లో



# సాగునీరు సాగేదెట్లా?

- లీకులమయంగా కాలువలు
- నిధులున్నా నిరాశే!
- తూతూ మంత్రపు మరమ్మత్తులు
- కొందరు అధికారులకు రాజకీయ అండ
- రైతన్నల గోస పట్టించుకోని అధికారులు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- కాలువలకు పెద్ద పెద్ద గండ్లు పడ్డా నీటిపారుదల శాఖ నిర్లక్ష్యంతో ఆయకట్టు చివరి ఎకరం వరకూ సాగునీరు సాగక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.చర్ల, దుమ్ముగూడెం మండలలాలకు వరప్రదాయనిగా పేరొందిన తాలిపేరు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుకు గత కొన్నేళ్ళుగా గ్రహణం పట్టినట్లుంది.

2లో

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు








- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు
- చింతకాని మండలంలో పర్యటించి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, చింతకాని మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం.

6లో

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

**ఇంతకీ సీజనల్ వ్యాధులు అంటే ఏంటి? ఎలా వస్తాయి..?**

దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని ఇండస్ హాస్పిటల్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధులు సోకడానికి ప్రధానంగా కలుషిత ఆహరం, మురికి నీరు. ఎక్కవ కాలం ఒకే ప్రాంతంలో నిలిచి ఉన్న మురుకి నీరు.. వాటి పై వాలే దోమలు ఈ వ్యాధులకు ప్రధాన కారణం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ సమయాల్లో చాలా మంది దగ్గుతూ కనిపిస్తారు. ఇలా ఒకరి నుంచి మరోకరికి దగ్గు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వల్ల వ్యాపించే మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధులు కొన్నిసార్లు మరింత ప్రమాదకరమైనవిగా మారుతాయి. అందుకే వాటిని ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా.. చికిత్స చేయించుకోవాలి. ఇలాంటి సమయాల్లోనే 'స్క్రబ్ టైఫస్' అనే ప్రాణాంతక జ్వరం కూడా దేశ వ్యాప్తంగా వ్యాపిస్తోంది. ఈ జ్వరం కూడా డెంగ్యూ జ్వరాన్ని పోలి ఉంటుంది. కానీ దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. కరోనా మహమ్మారి రాకతో సాధారణ జలుబుకు, కరోనాకు మధ్య తేడా గుర్తించడం చాలా కష్టంగా మారిందని వైద్యులు చెప్తున్నారు. అందుకే జలుబు విషయంలో అజాగ్రత్తగా వ్యవహరించడం తగదని అంటున్నారు. టైఫాయిడ్ లేదా కలుషిత ఆహారం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా.. వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం. అనంతరం వైద్యుల సూచనల మేరకు కామెర్లు మలేరియా, డెంగ్యూ జ్వరం, స్క్రబ్ టైఫస్, లెప్టోస్పిరోసిస్, హెపటైటిస్ పరీక్షలు చేయించుకోవాలి.

**సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు:**

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల కరోనాను అరికట్టడంతో పాటు అతిసార వ్యాధిని, ఇతర సీజనల్ వ్యాధులను కూడా దూరం చేసుకోవచ్చు. తీసుకునే ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త వహించాలి. కలుషిత ఆహారం, నీటిని దూరంగా ఉంచడం వల్ల డయేరియా, టైఫాయిడ్ జ్వరం నుంచి రక్షణ పొందవచ్చు. డెంగ్యూ, మలేరియాల జ్వరాలు సోకకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా మస్కిటో బ్యాట్లు, దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయోగించాలి. మనం నివసిస్తున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టుపక్కలా ఎక్కడా మురుగు నీరు నిలిచిపోకుండా చూసుకోవాలి. వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చు. పానీపూరీ , పండ్ల రసాలు, ఇతర జంక్ ఫుడ్కు దూరంగా ఉండాలి. మాస్క్ ధరించడం వల్ల సాధారణ జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి దూరంగా ఉండడమే కాకుండా.. కొవిడ్, మంకీపాక్స్ రాకుండా జాగ్రత్త వహించవచ్చు.

**సూర్య ప్రతినిధి: ఇండస్ హాస్పిటల్ లో ఎలాంటి స్పెషాలిటీ డాక్టర్స్ ఉంటారు**

డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి: ఇండస్ హాస్పిటల్ అనేది ఖమ్మంలోనే మొట్టమొదటిసారిగా 100 పడకల ఆసుపత్రిగా నెలకొల్పడం జరిగింది మా ఉద్దేశం పేద ప్రజలకి అత్యధిక నాణ్యమైన వైద్యం అందించే ఉద్దేశంతో కార్పొరేట్ హాస్పిటల్కు దీటుగా మొదటిసారిగా ఈ హాస్పిటల్ కి పునాది వేయడం జరిగింది ఇక్కడ ఎండి జనరల్ మెడిసిన్, న్యూరో సర్జన్ మరియు గ్యాస్ట్రో ఎంటాలజిస్ట్ మరియు యూరాలజీ విభాగం అంతే కాకుండా ఎంఎస్ జనరల్ సర్జరీ విభాగం ఉన్నాయి ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో రేడియాలజీ విభాగం అంటే ఒక పేషెంట్ వచ్చారంటే మొత్తం ఇక్కడే అతనికి కావాల్సిన స్కానింగ్ తో సహా ఇక్కడే ఉంటాయి దానివల్ల పేషంట్ కి ఎమర్జెన్సీ టైంలో బయటికి ఎక్కడ వెళ్లకుండా ఇక్కడే స్కానింగ్ ఉన్నాయి దీనికి వల్ల పేషెంట్ కి టైం వేస్ట్ కాకుండా సకాలంలో ట్రీట్మెంట్ జరిగి పేషంటు ఎంతగానో ఉపయోగపడుతుంది అంతేకాకుండా సర్జరీ టైం లో అత్యధిక ఆధునికమైన ఓటి వంటివి తో పాటు క్వాలిఫైడ్ నర్సింగ్ స్టాఫ్ మరియు క్వాలిఫైడ్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు డ్యూటీ డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటారు, మా ధ్యేయం పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుంది

# సాగునీరు సాగేదెట్లా?





మొదటి పేజీ తరువాయి

25 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన మధ్యతరహా ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్దేశిత లక్ష్యం నీరుగారుతుంది. ప్రధాన కాలువలకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయకుండా తూతూ మంత్రపు పనులు చేయడంతో కాలువల్లో సాగునీరు ముందుకు సాగడం లేదు. నిధులు ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు రైతులు అరిగోస పడుతున్నారు. పంట కాలం ముగిసిన తర్వాత కాలువలకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేస్తామని పదేళ్ళ పైబడి చెబుతున్న అధికారులు ఇంకా పనులు మొదలుపెట్టకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాలిపేరు ప్రాజెక్టు కుడి ఎడమ ప్రధాన కాలువల కింద ఉన్న 24,700 ఎకరాలకు సాగునీరు అందించడానికి 27 డిస్ట్రిబ్యూటర్ కాలువలు ఉన్నప్పటికీ అవి కూడా సింహభాగం చివరి ఎకరా వరకు నీరు అందించలేకపోతున్నాయి.ఆర్ డి 5,ఆర్ డి 7 డిస్ట్రిబ్యూటర్ ల మొదటి భాగంలో అడ్డంకులను తీయకపోవడం వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని స్థానిక రైతులు తెలుపుతున్నారు.కాలువల్లో తూటికాడలు, గుర్రపు డెక్క తీయడానికి గాను టెండర్లను ఆహ్వానించి నామమాత్రపు పనులు చేసి అవి కూడా పూర్తికాకుండానే లక్షల్లో బిల్లు స్వాహా చేశారని విమర్శలు ఉన్నాయి. ఆర్ కొత్తగూడెం, కుదునూరు గ్రామాల మధ్య ఎడమ ప్రధాన కాలువ 13వ కిలోమీటర్ వద్ద టపావాగు, జోడు చిలకల వాగుల వద్ద కాలువకు గండ్లు పడి ఏళ్లు గడుస్తున్నా సరైన మరమ్మత్తులు చేపించక ఇసుక బస్తాలు అడ్డుగా పెట్టి, తాత్కాలికంగా తూరలను ఏర్పాటు చేసి నెట్టుకొస్తున్నారు. కాలువలో ఎటువంటి అడ్డంకి లేకుండా నీరు వేగంగా ప్రవహిస్తేనే ఆయకట్టు చివరి ఎకరా వరకు సాగునీరు అందుతుందనే సూత్రాన్ని మరిచిన నీటిపారుదల శాఖ అధికారులు అరాకొరా పనులు చేసి చేతులు దులుపుకోవడం వల్ల ఆయకట్టు రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది.ఖరీఫ్ సీజన్ తర్వాత మెయింటెనెన్స్ పనులు చేపడతామని, రిజర్వాయర్లో పూడిక తీస్తామని సంవత్సరాల తరబడి పదేపదే అదే మాటలు చెబుతూ కాలం వెళ్లబుచ్చడం పట్ల రైతులు మండిపడుతున్నారు. రైతుల బాగు కోసమే రబీకి నీళ్లు ఇస్తున్నామని చెబుతూ అది కూడా దామాషా పద్ధతి ద్వారా ఇస్తూ మూడు జోన్ ల రైతుల మధ్య తగువులు పెడుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి.

**నిధులు ఉన్నా.....నిర్లక్ష్యం నీడన ప్రాజెక్టు**

తాలిపేరు ప్రాజెక్టుకు రంగులు,గేట్లకు మరమత్తులు,దెబ్బతిన్న చోట కాలువలను రిపేర్ చేయడం,ఇతరత్రా మరమ్మత్తులకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని వినికిడి. దీనికి తోడు కాలువలో పూడికతీత, తూటికాడ తొలగింపు, పై భాగాన పిచ్చి మొక్కల తొలగింపునకు సుమారు 80 లక్షల రూపాయల నిధులు కూడా మంజూరయ్యాయని తెలుస్తోంది. అయితే ఈ నిధులు ఏమయ్యాయి, వాటికి సంబంధించిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయో ఇంతవరకు ఆయకట్టు రైతులకు ఎవరికీ తెలియకపోవడం గమనార్హం. ప్రతి ఏడాది జూలై నెలలో నియోజకవర్గంలోని ముఖ్య ప్రజా ప్రతినిధిని ముఖ్యఅతిథిగా పిలిచి చాలా అట్టహాసంగా కుడి ఎడమ కాలువలకు సాగునీరు విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహించే అధికారులు ఆ తర్వాత కాలువలకు గండ్లు పడి రైతులు పడే ఇబ్బందులను పట్టించుకోకపోవడం దారుణమని రైతులు మండిపడుతున్నారు. కాలువలకు గండ్లు పడిన విషయం రైతులు చెబితే కానీ తెలుసుకోలేని పరిస్థితిలో నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు ఇరిగేషన్ అధికారులకు ప్రముఖ రాజకీయ నాయకులు వత్తాసు పలకుతుండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తున్నదని రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపి తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టు చివరి ఎకరం వరకు నిరాటంకంగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు, రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

**రైతులంటే అంత అలుసా?..సీతాపతి రాజు... రైతు**




ఇరిగేషన్ అధికారులు రైతులను అలుసుగా చూస్తున్నారు. మేము చెబితే తప్ప క్షేత్రస్థాయి పరిశీలనకు రావడం లేదు. ప్రధాన కాలువలు ఎక్కడ బలహీనంగా ఉన్నాయో ఇరిగేషన్ అధికారులకు తెలియదా? ఏళ్ల తరబడి అవే మాటలు చెబుతూ రైతులను మోసగించడం సబబు కాదు. గత రబీ సీజన్ ముగిసిన తర్వాత మరమ్మత్తులు చేస్తారనుకుంటే ఇప్పటివరకు అతీగతీ లేదు.కాలువలకు సాగునీరు విడుదల చేసే కార్యక్రమానికి వచ్చిన రైతుల కోసం టెంటు ఏర్పాటు చేయక పోవడం దారుణం.ఈ ఏడాదైనా శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి.

# చదువు సంస్కారాన్ని నేర్పుతుంది

మొదటి పేజీ తరువాయి





సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ 30 వేల ఖరీదైన వంటషెడ్ నిర్మాణానికి కావలసిన నిధులు, మండల పరిషత్ విద్యార్థులకు రూ 20 వేల ఖరీదు తో నోటు పుస్తకాలు కొల్లి ఫౌండేషన్ ద్వారా వితరణగా అందజేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి విద్యార్థులతో మమేకమై చదువుతోపాటు మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభను సమయానుకూలంగా ప్రదర్శిస్తే అనుకున్న లక్ష్యాలను అవలీలగా సాధిస్తారని ఒక పంతులమ్మగా కల్పనా చౌదరి పాఠశాల విద్యార్థులకు విషదీక కరించారు. తాను కూడా ఎంతో కష్టపడి చదువుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచానని అందుకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనం చేశారు. క్రమక్రమంగా మారుతున్న సమాజం కోసం ప్రభుత్వ పాఠశాలలు శరవేగంగా అభివృద్ధి చెందాలని నాణ్యమైన విద్య బోధన అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సామాజిక సేవకులు ఉపేందర్ నాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ వర్గం మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెక్కును అందజేసిన విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతకానికి గురిఅయ్యే మృతి చెందిన బాధిత కుటుంబాలకు విద్యుత్ శాఖ ద్వారా సరఫరా చేసిన ప్రమాద బీమా చెక్కులను సోమవారం విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయంలో ఏ ఈ సాయి తరుణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో గతంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన చింతల వెంకటేశ్వర్లకు 5 లక్షలు, అన్నపురెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో రింగ్ చిట్టెయ్య గేదకు 40 వేల రూపాయలు, పెంట్లం గ్రామంలో చిన్న నాగేశ్వరావు గేదకు రూ 40 వేలు శాంక్షన్ అయ్యాయన్నారు. బాధిత కుటుంబీకులకు చెక్కులు అందజేశామన్నారు. వినియోగదారులు రైతులు విద్యుత్తును వినియోగించుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పశువులు విద్యుత్ ప్రమాదాల గురికాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని, గృహ వినియోగదారులు ఇంటి ఆవరణంలో ఎర్త్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

### భద్రాచలం జూనియర్ కళాశాల లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను అభివృద్ధి చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారిని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడంతో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు.భద్రాచలం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల లో సెమినార్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెమినార్ హాల్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళాశాల లో టాయిలెట్లు పరిశుభ్రత లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టాయిలెట్స్ను వెంటనే నిర్మించాలని అన్నారు.కళాశాల చుట్టు పక్కల దోమల నివారణ మందు పిచికారి చేయించాలని ఆయన సూచించారు. కళాశాల చుట్టు పక్కల పారిశుధ్యం పనులు వెంటనే చేపట్టాలని, జూనియర్ కళాశాలలో వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు తగ్గట్టుగా తరగతి గదుల్లో బల్లలు ఏర్పాటు చేయాలని, ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను అభివృద్ధి చేసి విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలకు దూరం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సౌజన్య,పవన్, కళ్యాణ్, గీత, అముల్యా, అనిత, స్వరూప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలి





### భద్రాచలం ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి, రాహుల్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన దర్బా ర్ లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు.భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బారులో వ్యక్తిగత వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్న ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత యూనిట్ అధికారులకుఅయన ఆదేశించారు. గిరిజన దర్బార్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి వారి కి న్యాయం చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాని కి అందేలాగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గిరిజనుల నుండి వచ్చిన దరఖాస్తులు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీపై రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా తమ పొలాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, గురుకులాలలో సీట్లు ఇప్పించుట కొరకు, ట్రై కార్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించుట కొరకు, వితంతు, ఒంటరి మహిళ, వృద్ధాప్యపు పెన్షన్లు ఇప్పించుట కొరకు, కళ్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు అందించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు.గిరిజన దర్బార్లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి విడుత లవారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు,ఎస్ ఓ భాస్కర్ రావు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, కొండ రెడ్ల అధికారి రాజారావు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ డి టి లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, ప్రమీల బాయ్, నరసింహారావు, మోహన్, భార్గవి, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గంగిరెడ్డి వెంకటరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని పాండురంగాపురం రైతు గంగిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు ప్రమాదంలో మణుగూరులో మరణించగా, పాల్వంచ కు తీసుకువచ్చారు. సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి సోదరులు, కుటుంబసభ్యులు గంగిరెడ్డి సుందర్ రెడ్డి, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, సూరసాని భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమా వెంకట్ రెడ్డి, కలగొట్ల నాగిరెడ్డి, మార్గం అంకయ్య, అడేపు చిన్న వెంకట్రామయ్య, అడేపు దయాకర్, కందుకూరి రాము, మాలోత్ కోటి నాయక్ ఉండేటి శాంతి వర్ధన్, డిష్ నాగేశ్వరరావు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ బూతు లెవల్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

### వెల్లడించిన భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) –** భారత ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు భద్రాచలం మండల పరిధిలోని ఓటర్ పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున భద్రాచలం మండలం పరిధిలోని అందరూ బూత్ లెవెల్ అధికారులు ఈనెల 15వ తేదీన ఉదయం భద్రాచలంలోని డిగ్రీ కళాశాలకు తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

# ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోన్ టిక్ కొలిమి విధానంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ లోని డంపింగ్ యార్డ్ లోని సెగ్రిగేషన్ షెడ్ లో మట్టి, మట్టి ఇటుకలతో నిర్మించిన కోన్ టిక్ కొలిమినందు ఎండిన సర్కారు తుమ్మ, చెట్ల కొమ్మలు చిన్న చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారు చేసే ప్రక్రియను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. సోమవారం పరిశీలించారు.ఈ విధంగా తయారైన బయోచార్ ( జీవ బొగ్గు )ను గోమూత్రం, గోవు పేడ లో కొన్ని రోజులు నిలువ ఉంచి, ఆరబెట్టి,పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం అభివృద్ధి అవుతుందని, అధిక దిగుబడులు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలలో గృహముల నుండి, షాపుల నుండి చెత్త సేకరించేటప్పుడు తడి చెత్త పొడి చెత్తగా వేరువేరుగా సేకరించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లోని సెగ్రి గేషన్ షెడ్లలో తయారుచేసిన( కూరగాయ వ్యర్థాలు ) కంపోస్ట్ ఎరువును కూడా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిని, డిఎల్పిఓ ప్రభాకర్ రావు, ఎంపీ ఓ సత్యనారాయణ, డి ఆర్ డి ఏ ఈ సి రాజు, ఎంఈఓ రాజేశ్వరి, ఏఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

# మేక పాలు శ్రేష్టమైనవి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### మేక పాల విక్రయ కేంద్రాం ప్రారంభం



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** గేదె, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ నందు మహిళా శక్తి క్యాంటీన్ లో మేకపాల విక్రయ స్టాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి మరియు స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేదె, ఆవు పాలు లీటర్ రూ 80 ల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు ఋ 3000 నుంచి 4000 లు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్లు ఆనందరావు, బాలకృష్ణ, రామకృష్ణ మరియు సంతోష్, గోపాలమిత్ర సత్యనారాయణ, మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో అక్రమ మట్టి తోలకాలు

### సామాన్యులకు అందని మట్టి..



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని కుంటి నాగులగూడెం, పెట్రోల్ బంకు సమీపంలో అక్రమ మట్టి తోలకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ఇక్కడ ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి, సాయంత్రం వేళల్లో లారీల ద్వారా మట్టిని తరలిస్తున్నారు.ఈ అక్రమ కార్యకలాపాల వల్ల సామాన్య ప్రజలు మట్టి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వారికి అవసరమైన మట్టి దొరకడం లేదు.ఈ దందాపై అధికారులు దృష్టి సారించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇలాంటి అక్రమ తోలకాల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడటమే కాకుండా, పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి



### ఏఐటీయూసీ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్

**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్) –** కాంట్రాక్టు కార్మికులుగా ఇల్లందు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసినప్పటికీ దానికి విరుద్ధంగా సింగరేణి కాంట్రాక్టర్లు సకాలంలో వేతనాలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని నజీర్ మండిపడ్డారు. ఇల్లందు ఏరియాలో జేకె సివిల్, జేకె ఓసి,24 సివిల్, కొయగూడెం ఓసిపి లో వివిధ పనులు కాంట్రాక్టు కార్మికులు నిర్వహిస్తున్నారని వారి వేతనాలు ప్రతినెల ఏడొవ తేదీలోగా చెల్లించాలని లెటర్ నేం.సిపిఆర్/పిఈఆర్/ఐఆర్/784 తెది :6-07-2023 న సింగరేణి ఉత్తర్వులు జారీచేసింది కాని దానికి భిన్నంగా కాంట్రాక్టర్లు చెల్లించకపోవడంతో పాటు కంపెనీ ఉత్తర్వులను ఉల్లంఘించి పదిహేను తేదీలో ఇరవై తేదీలో వేతనాలు కార్మికుల ఖాతాలో వేస్తున్నారనీ, నేటి వరకు కార్మికుల వేతనాలు చెల్లించలేదనీ,కార్మికుల కుటుంబాలు ఈ వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.సకాలంలో వేతనాలు అందక కుటుంబాలు అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇకనైనా కంపెనీ ఉత్తర్వులను పాటిస్తూ కాంట్రాక్టర్లు కార్మికుల వేతనాలు వేసెలా సింగరేణి అధికారులు చూడాలని నజీర్ అహ్మద్ యాజమాన్యంను డిమాండ్ చేశారు.

# సమ్మెను సెలవుగా పరిగణించాలి..

### టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న సింగరేణి కార్మికుల వేతనాన్ని సెలవు దినముగా పరిగణించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ కార్యదర్శి ఎస్. రంగనాథ్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ మనుగడకోసం కార్మికుల, అధికారుల ఉద్యోగ భద్రతకోసం, కార్మిక చట్టాల రక్షణకోసం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి జేఏసీ ఇచ్చిన పిలుపుతో సింగరేణి కార్మికులు జూలై తొమ్మిదవ తేదీన ఒక్కరోజు సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. సమ్మె సంపూర్ణంగా విజయవంతం అయ్యిందనీ, ఈ సమ్మెతో భవిష్యత్ కార్మికోద్యము కార్యాచరణకు ఊతమిచ్చి కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసినట్లయిందనీ, ఈ సమ్మెలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కూడా పాల్గొన్నాయనీ, చట్టబద్ధమైన ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులకు వేతన నష్టం జరగకుండా సెలవు పెట్టుకునే అవకాశం కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోరుతుంద నీ తెలిపారు. అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులకు కూడా సెలవురోజు పని కల్పించి నష్టపోకుండా వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# కాలేజీ సెంటర్ అడ్డా ఆటో వర్కర్లకు న్యాయం చేయండి

### ఐటీడీఏ పీవో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాహుల్ ని కోరిన ఆటో కార్మికులు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం చింతూరు ప్రాంతాలకు ఆటో సర్వీసులు ప్రతిరోజు నిర్వహించుకుంటూ సుమారు 200 కుటుంబాలను పోషించుకుంటున్నామని, కొంతమంది వ్యక్తులు అడ్డాను ఆక్రమించి అక్రమ కట్టడం నిర్మించడం ద్వారా ఆటోలకు అడ్డా లేకుండా చేస్తున్నారని సోమవారం నాడు ఆటో కార్మికులు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు కాలేజీ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం చింతూరు వి ఆర్ పురం ప్రాంతాలకు 200 పైగా ఆటోలు ప్రయాణికులను తీసుకుని వెళ్లి వస్తుంటాయని ప్రస్తుతం ఆ అడ్డాపై కన్నేసిన కొంతమంది స్థానిక అధికారులను లోబర్చుకొని తమకు అడ్డా లేకుండా చేసి తమ కుటుంబాలను రోడ్డును పడటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వాపోయారు. గతంలో ఐటీడీఏ పీవో గా పనిచేసిన నటరాజ్ గుల్జార్ చింతూరు కూనవరం ప్రాంతాలకు వెళ్లే ఆటోల కోసం అధికారులతో మాట్లాడి ఆటో అడ్డాకు స్థలం కేటాయించాలని వారు తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ అధికారులు సులభ కాంప్లెక్స్ నిర్మించగా దాని ప్రక్కన ఉన్న ఆటో అడ్డా స్థలంలో కొంతమంది రేకులు షెడ్యూల్ వేసుకొని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కావున గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన మీరు కలుగజేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు. ఈ ఆటోల మీద జీవించే కుటుంబాలలో అధిక శాతం గిరిజన కుటుంబాలని వారు తెలిపారు. దీనికి స్పందించిన పిఓ మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కూడా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్, రాయల శ్రీను, తుమ్మారపు కోటేశ్వరరావు, గొల్ల నరేష్, యాదగిరి, రవీందర్, మహేష్, సతీష్ తోపాటు గిరిజన రంగాల నాయకులు పూనం వీరభద్రం, పూనం కృష్ణ , సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కరకగూడెం, సూర్య ( మేజర్ న్యూస్) –** జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కు ఇటీవల మాతృవియోగం చెందిన విషయం తెలిసిందే. సోమవారం కరకగూడెంలో రేగా నివాసం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి, నివాళులర్పించారు. అనంతరం రేగా కాంతారావు కుటుంబాన్ని పరామర్శించారు.

# సతీష్ అడ్వకేట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయవాదిపై అట్రాసిటి కేసు నమోదు చెయ్యాలి

### బిఎస్పీపార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్ చార్జ్ గుర్రాల దుర్గాభవాని



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్ )–** భద్రాచలం న్యాయవాది సాధన పల్లి సతీష్ పై మాధ్యమాలలో కుల అహంకార వ్యాఖ్యలు చేసిన సహచర అడ్వకేట్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చెయ్యాలని బి ఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు ఉన్నత చదువులు చదివి,న్యాయ వాద వృత్తి చేపట్టినా ఆదిపత్య కుల వర్గాల నుండి అవమానాలు తప్పడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక న్యాయ వాదికే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఊహించడానికే కష్టం గా ఉందని అన్నారు.భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 17 కుల వివక్ష ను రద్దు చేసినప్పటికీ రాజ్యాంగం చదువుకొని లాయర్ వృత్తి చేస్తున్న సదర్ అడ్వకేట్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించారు. తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్టు చేసి, లా లైసెన్స్ సర్టిఫికెట్ ను రద్దు చేసి బార్ కౌన్సిల్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. న్యాయ వాద వృత్తకే సదరు లాయర్ కళంకం తీసుకొచ్చారని అన్నారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొండా చరణ్ , సామల ప్రవీణ్, గోగికార్ రామ్ లక్ష్మణ్, గుర్రాల విజయ్ కుమార్, ఎస్.కె జహీర్ ఉద్దీన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి దమ్మపేటలో ఆధార్ క్యాంప్.. ఎంపీడీవో రవీంద్రారెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** నేటి నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 15, 16, 17, తేదీల లో ఆధార్ క్యాంప్ నిర్వహించబడుతుందని స్థానిక మండల అభివృద్ధి అధికారి బి రెడ్డి రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, మండలాల పరిధిలోని ప్రజలు వారి ఆధార్ కార్డు లోని లోటుపాట్లను సరి చేసుకునే దిశగా ఆధార్ క్యాంపు నిర్వహించబడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పుట్టిన తేదీ,మరియు వారి స్థానిక సర్టిఫికెట్లను తీసుకొని ఉదయం 10 గంటలకు క్యాంపుకు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే ఈ మెగా క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# భద్రాద్రి జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలి






### భద్రాది జిల్లాకు అన్యాయం చేయకండి

### జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సీతారామ ప్రాజెక్టు లో భద్రాది కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా అన్నారు. సోమవారం 21 ఏరియా లోని కొవ్వూరి రాయలింగు సభా ప్రాంగణంలో జరిగిన 19వ సిపిఐ మండల మహాసభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ ద్వారా ఇల్లందు, డోర్నకల్ మహబూబాబాద్, పినపాక నియోజకవర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. 21 ఏరియాకి సిపిఐకి కంచుకోట లాంటిదని, ఎంతోమంది సిపిఐ నాయకులు 21 ఏరియా తయారుచేసిందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి బిజెపి

# వన మహోత్సవ విజయవంతానికి పటిష్ట కార్యాచరణ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రత పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ,-రెవెన్యూ, అటవీ భూముల సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వన మహోత్సవం విజయవంతానికి ప్రణాళిక చేసి, పటిష్ట కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి రెవెన్యూ, అటవీ భూములు, వన మహోత్సవం, ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రతపై రెవెన్యూ, అటవీ, గురుకులాల ప్రాంతీయ అధికారులతో సోమవారం సమీక్షించారు.జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలాల వారిగా 10 ఎకరాలకు తక్కువ కాకుండా బ్లాకుల గుర్తింపు చేయాలన్నారు. అటవీ యేతర భూముల్లో మియావాకి తరహాలో మొక్కలు నాటి ప్రకృతి వనాల ఏర్పాటు చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థలాల గుర్తింపు చేసి, పిట్టింగ్, ప్లాంటింగ్ కి ప్రణాళిక చేయాలన్నారు. జూలై ఆఖరి వారంలోగా బ్లాకుల్లో ప్లాటింగ్ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇప్పటికే 7 మండలాల్లో గుర్తించిన బ్లాకుల్లో ఏ తరహా మొక్కలు నాటాలి, వాటరింగ్, వాచ్ అండ్ వార్డ్ తదితర అన్ని ఏర్పాట్లకు ప్రణాళికాబద్ధంగా అటవీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కు కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. రహదారుల కిరువైపుల బుష్ క్లియరెన్స్, పిట్టింగ్ చేపట్టి, రహదారుల కిరువైపుల పచ్చదనం పెంపొందించాలన్నారు. ప్రభుత్వ గురుకులాల్లో ఒక్క చోట ఫుడ్ పాయిజన్ అనే మాట రాకూడదని, ఈ దిశగా సంబంధిత ఆర్సీఓ లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో పిల్లలకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని అన్నారు. శుచి, శుభ్రమైన ఆహారం పిల్లలకు అందించేలా చూడాలన్నారు. తహసీల్దార్ లు వారి పరిధిలోని ప్రభుత్వ గురుకులాల సందర్శన వారానికి ఒక సారైనా చేపట్టి, పరిసరాలు, కిచెన్, వంటలు ఎలా జరుగుతున్నాయి తనిఖీలు చేయాలని, పిల్లలతో భోజనం చేయాలని, పిల్లలకు, సిబ్బందికి శుచి, శుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. టేస్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, హైజిన్ కమిటీ, హెల్త్ కమిటీ, స్టూడెంట్ కమిటీ లు క్రియాశీలకంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శాఖల వారిగా ప్రభుత్వ గురుకులాల్లో ఆర్సీవోలు చేపడు తున్న పర్యవేక్షణ





చర్యలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ భూముల పరిస్థితిపై అధికారులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ, రెవెన్యూ భూముల వివాదాలు జాయింట్ సర్వే తో ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి. మండలాల నుండి సమాచారం సంబంధిత తహసీల్దార్ ల నుండి రావాలని అన్నారు. ఏ సంఘటన జరిగిన అది వెంటనే తహసీల్దార్ లు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఆర్డీవోలు నర్సింహారావు, వివిధ శాఖల ఆర్సీవోలు, రాజేందర్ గౌడ్, అదనపు డిఆర్డీవోశిరీష, జిల్లాలోని ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలిన రాబందుల కోట

**-కదులుతున్న అక్రమాల డొంక**
**-నేటికీ "కోటి ఆరు లక్షలకు " పైగా అవినీతి**
**-రికవరీకి జిల్లా అధికారులు ఆదేశం**
**-లేకుంటే క్రిమినల్ కేసు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై "నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాలకు తోడు అక్రమార్కుల ఆటకట్టించటానికి పకృతి తోడవడంతో కుప్పకూలిన రాబందుల కోటతో అక్రమార్కుల డొంక కదులుతుంది. వివరాల్లోకెళ్తే కుర్నవల్లి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘంలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో జరిగిన అక్రమాలు,అనర్హులకు రుణాలు మంజూరు,నాసిరకం ధాన్యం మిల్లు నిర్మాణం పై వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన జిల్లా యంత్రాంగం వైరా ఫీల్డ్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ కుమార్ను విచారణ అధికారిగా నియమించింది. విచారణలో భాగంగా జిల్లా సహకార సంఘ అధికారి రిపోర్టులో పొందుపరిచిన అంశాల ప్రకారం కూలిన రైస్ మిల్లు పై తొలత విచారించగా షెడ్ నిర్మాణం కోసం సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఒక కోటి 99 లక్షల 68 వేల రూపాయలు అవసరమని అప్లై చేశాడని,ఆ నిధులు మంజూరు విషయంలో పాలకవర్గం అనుమతులు గాని,అధికారుల అనుమతులు లేకుండా అక్రమార్గంలో ఏకపక్షంగా నిధులను మంజూరు చేయించుకున్నాడని రిపోర్టులో పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రణాళిక రిపోర్ట్ ఏమీ లేకుండా నగదును డిసిసిబి తల్లాడ నుంచి విత్ డ్రా చేసుకున్నాడని,ఈ నిధులను సివిల్ కన్స్ట్రక్షన్ కూలీలకు ఉపయోగించినట్లు రిపోర్టులో పొందుపరచడం జరిగింది.చైర్మన్ ఏకపక్షంగా "వీరం కన్సల్టెన్సీకి" సాంకేతిక నిర్మాణం కోసం ఇవ్వటం జరిగిందని,ఇందులోనూ పాలకవర్గం అనుమతి గాని,ఎటువంటి కొటేషన్లు గాని లేకుండా అవినీతికి పాల్పడి నాసిరక నిర్మాణం చేపట్టాడని తెలిపింది.చైర్మన్ చేసిన





అక్రమాలలో తోడుగా సొసైటీ సీఈఓ ఓగ్గు నరసింహారెడ్డి కూడా సహకరించినట్లు కూడా రిపోర్ట్ లో పేర్కొంది.సీఈఓ నిర్లక్ష్య ధోరణితో తన విధులను మరిచి సంబంధిత అనుమతులకు ఎటువంటి పత్రాలు లేకుం డా నగదు బదిలీలో చైర్మన్కు తన సహాయ సహకారాలు అందించాడని పేర్కొన్నారు. సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి తో కలిసి,సొసైటీ సీఈవో ఓగ్గు నరసింహారెడ్డి జనరల్ బాడీ మీటింగ్ పెట్టినట్టు,అందులో అనుమతి తీసుకుని దస్తావేజులు, దస్త్రాలు, అనుమతులు అంచనాలు లేకుండా తీర్మానం చేశాడని రిపోర్టులో పొందుపరిచారు.అంతేకాకుండా మల్టీ సర్వీస్ సెంటర్ అనే స్కీమ్ ద్వారా నాబార్డ్ నుంచి ముందుగా "రెండు కోట్ల మూడు లక్షల 86 వేల 110 రూపాయల" అంచనాతో దరఖాస్తు చేసుకొని,మరొక తీర్మానంతో ఏకంగా అంచనాను నాలుగు కోట్ల 54 లక్షల 58 వేల 921 రూపాయికి ఎటువంటి దస్తావేజులు లేకుండా పెంచినట్లు రిపోర్టులో పేర్కొంది.ఈ అంశాలపై ముందుగా విచారణ చేపట్టిన విచారణ అధికారి ఇందులో ఒక కోటి ఆరు లక్షల 50 వేల 660 రూపాయలు బిల్లు షెడ్ కూలడం వలన జరిగిన నష్టపరిహారంగా నిర్ధారించారు.ఈ నగదును చైర్మన్ ప్రదీప్ రెడ్డి,సొసైటీ సీఈఓ ఓగ్గు నరసింహారెడ్డి సంయుక్తంగా సొసైటీ కి చెల్లించాలని లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు విషయంలో జరిగిన అక్రమాలపై, అడ్డదారిలో అనర్హులకూ రుణాలు మంజూరు విషయంలో కూడా అవినీతికి పాల్పడిన విషయాలపై త్వరలోనే నివేదిక అందిస్తామని తెలిపారు.ఈ సమాచారాన్ని పాలకవర్గ సభ్యులందరికీ వ్యక్తిగతంగా అందించడం జరిగిందని జిల్లా సహకార సంఘ అధికారి రిపోర్టులో పేర్కొన్నారు.

# టియూడబ్ల్యుజె కార్యవర్గాలను సన్మానించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
టియూడబ్ల్యుజె నగర, ప్రెస్ క్లబ్ , ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలను రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించి సన్మానించారు. ఆదివారం రాత్రి మంత్రి ని ఖమ్మం లోని క్యాంప్ కార్యాల యంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా నేతలు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ కమిటీ సభ్యులను మంత్రికి పరిచయం చేశారు. అనంతరం మంత్రి అభినందిస్తూ సన్మాని ంచారు. జర్నలిస్టుల పక్షాన పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్ట్ నలజాల వెంకట్రావ్, తాళ్ళూరి మురళి కృష్ణ, ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ మైసా పాపా రావు, నగర అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జనా ర్దనా చారి, కోశాధికారి ఏలూరి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి. శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి ఆరోగ్యాంగా ఉన్నాను.. మండే పుడి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 14)సింగరేణి మండలం తెలుగుదేశం ఎన్నో ఏళ్లుగా పార్టీని సింగరేణి మండలంలో నిలబెట్టి నాయకుడిగా పేరు ఉంది.మండలంలో ఇప్పటివరకు ఎన్నో మంచి పనులు చేసిన వ్యక్తిగా పేరు సాధించుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనారోగ్యంతో గచ్చిబౌలి ఒమేగా హాస్పిటల్ స్టంట్ వేపించుకొని నిన్న డిశ్చార్జ్ అయి ఖమ్మం వచ్చిన మండెపూడి శ్రీనివాసరావును పలువురు



తెలుగుదేశం జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులు పరామర్శించి,ధైర్యం చెప్పారు.జాతీయ తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీ నన్నూరి నర్సిరెడ్డి,రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు హరికృష్ణ ,ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రామనాథన్,రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్ గారు, గుత్తా సీతయ్య, హనుమంతరావు,పూర్ణచంద్రరావు, వీరితోపాటు గంగారబోయిన శ్రీనివాసరావు,మారబోయిన రాము, సక్రు, నరేష్,లావణ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకి వివాహిత మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ముత్తగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. పాము కాటుకి ఓ వివాహిత మహిళ మృతి చెందిన ఘటన పెనుపల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన గరిడి నాగేశ్వరరావు భార్య విజయలక్ష్మి (35) పాము కాటుతో మృతి చెందింది. సోమవారం తెల్లవారు జామున నిద్ర లేచి ఇల్లు ఉడుస్తుండగా మెస్ గేటు వద్ద ఉన్న పాము ఆమె పాదం బొటన వేలిని కరవడంతో తీవ్ర అస్వస్థకు గురైంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరుకునే లోపే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతురాలికి కుమారుడు కార్తీక్, కుమార్తె భవ్యశ్రీ ఉన్నారు. విజయలక్ష్మి మృతితో ముత్తగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి...



**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**-రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**-మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు**

**-చింతకాని మండలంలో పర్యటించి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, చింతకాని మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం.**






**చింతకాని, జూలై -14:సూర్య మేజర్ న్యూస్‌:-** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.



మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లండి : వైరా ఎ.సి.పి. రెహమాన్



**వైరాసూర్యమేజర్ న్యూస్‌:** వైరా ఎ సి పి. రెహమాన్ హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎ.సి.పి కి వివరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఎ సి పి రెహమాన్ సొసైటీ సభ్యులను అభినందించారు.మానవ హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.నాకు కూడా సామాజిక కార్యక్రమాలంటే ఇష్టమని, మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కువగా సీనియర్ సిటిజెన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరంఎ సి పి రెహమాన్ ని హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,కో ఫౌండర్ ఆదూరి మణి, నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లరావు(కె వి ఆర్) జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కోట అంజయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ గంజాయి కుమారి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు. మానవ హక్కులు - చట్టాలపై శిక్షణ.రాష్ట్ర వ్యాప్తంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ లో పనిచేస్తున్న కార్యకర్తలకు బాలల హక్కులు, విద్యా హక్కు చట్టం, మహిళా హక్కులు, తల్లిదండ్రులు, వయోవృద్దుల పరిరక్షణ చట్టం మొదలగు వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా చేపట్టే కార్యక్రమాలకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని, ఈ నెలలో ఎర్రుపాలెం మండలంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నిర్ణయించడం జరిగింది.

సూర్య
మంగళవారం 15 జూలై 2025

# భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి



**- దళితులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.**
**-ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్.**
**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**
**-ఖమ్మంలో ఎస్సీ మోర్చా ఆందోళన"**
**-ఖమ్మంలో అట్టుడికిన బీజేపీ కార్యకర్తలు.**
**-ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన"**
**-అరెస్టులతో ఉద్రిక్తత"పోలీసుల మధ్య తోపులాట.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితుడైన రామ్‌చందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన విమర్శలు, రోహిత్ వేముల ఘటనను ఆధారంగా తీసుకుని పెట్టిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఖమ్మంలో బీజేపీ కార్యకర్తలు బహిరంగంగా వీటికి వ్యతిరేకంగా తిరుగుబాటు పలికారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజకీయ ఉగ్రతను కలిగించింది. నేతల ఘాటు వ్యాఖ్యలు, పోలీసులు అరెస్టులు చేసిన తీరుతో ఈ అంశం మరింత రసవత్తరంగా మారింది. దళిత గౌరవం, రాజ్యాంగ విలువలు, పార్టీలు చెప్పే మాటల వెనక ఉన్న నిజాయితీపై ఈ సంఘటన తీవ్ర చర్చకు దారి తీస్తోంది.తెలంగాణలో రాజకీయ సంచలనానికి కేంద్రంగా మారిన రామ్‌చందర్ రావు నియామకంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను గాయపరిచినట్లు ఖమ్మంలో బీజేపీ, ఎస్సీ మోర్చా కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 'బట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి', 'దళిత గౌరవాన్ని తుంగలో తొక్కే ప్రయత్నాన్ని అంగీకరించము' అంటూ నినాదాలతో ఆవేశంగా స్పందించారు.నిరసన ప్రదేశంలో క్షణాల్లోనే వాతావరణం ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లు బట్టి విక్రమార్కపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "రామ్‌చందర్ రావు నియామకం న్యాయబద్ధమైనది. ఆయనపై ఎలాంటి నేర రుజువులు లేవు. ఆయనను లక్ష్యంగా చేసుకొని భట్టి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. దళితుల గౌరవాన్ని బీజేపీ ఎల్లప్పుడూ కాపాడుతోంది. రాష్ట్రపతి స్థాయిలోనూ, కేంద్ర మంత్రిత్వ పదవుల్లోనూ దళితులకు అవకాశాలు ఇచ్చింది బీజేపీయే. భట్టి గారికి కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం లేకపోవడమే ఇలా బురద జల్లడానికి కారణం," అని ఆరోపించారు.కోటేశ్వరరావుతో పాటు ఎస్సీ మోర్చా నేతలు కూడా బట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రోహిత్ వేముల పేరిట సున్నితమైన అంశాలను రాజకీయ లబ్ధికోసమే వాడుకుంటున్నారన్నారు. "కోర్టు ఎలాంటి తప్పు నిర్ధారించని స్థితిలో, ఒక బాధ్యతగల డిప్యూటీ సీఎం ఇలా మాట్లాడడం అసభ్యంగా, అసహనంగా ఉంది. ఇది వ్యక్తిగత ద్వేషానికి రాజకీయ వేదికగా వాడుకున్న తీరుకు ప్రతీక" అంటూ మండిపడ్డారు.నిరసన ఉధృతంగా సాగుతుండగా పోలీసులు అక్కడకు చేరుకుని శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో ఆందోళనను అడ్డుకున్నారు. అయితే నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో కార్యకర్తలు, పోలీసులు ఎదురెదురుగా నిలిచారు. నినాదాలు, తోపులాటల మధ్య పోలీసులు బీజేపీ కార్యకర్తలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టులతో పాటు పోలీస్ వాహనాల్లోకి తరలించిన ఈ దృశ్యాలు నగరంలో ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పాయి.ఈ నిరసన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భట్టి వ్యాఖ్యలు ఒకే సమయంలో దళిత చైతన్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, బీజేపీపై అనవసరమైన మచ్చ వేయడమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నేతలు బట్టి క్షమాపణ చెప్పే వరకూ తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులుకోటమర్తి సుదర్శన్, గంటేల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లికా అంజయ్య, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ నున్న రవికుమార్, రీగల్ ప్రతాప్, చిన్ని కృష్ణ కందుల శ్రీకృష్ణ, తగరం శ్రీనివాస్, వీరెల్లి రాజేష్, విజయరెడ్డి, మంద సరస్వతి ,మణి, రుద్ర ప్రదీప్, బోయినపల్లి చంద్రశేఖర్, నకరికంటి సతీష్, శాసనల సాయిరాం, ఈదుల వీరభద్రం, గడీల నరేష్, ధనేకుల నారాయణ, దార్ల మల్లేశ్వరి, గుత్తా వంశీ, పమ్మి అనిత, జ్వాల తదితరులు పాల్గొన్నారు.







# కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు...



**-డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క**
**-కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):/కూసుమంచి, జూలై -14:**

కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ద చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్దరణ చేశామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భాండాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చేశామని తెలిపారు.ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# ఆధార్ క్యాంప్‌ను ప్రారంభించిన ఆర్టీవో

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –**

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆధార్ కార్డు సవరణ క్యాంపుకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.సోమవారం భద్రాచలం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించు ఆధార్ క్యాంపును ఆర్డీవో దామోదర్ రావు ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంచడంతో ప్రజలు ఆధార్ క్యాంప్ కు విచ్చేసి వారి యొక్క ఆధార్ కార్డు లోని తప్పులను సవరించుకున్నారని అన్నారు. దాదాపు 600 మందికి పైగా ప్రజలు హాజరయ్యారని 300 మందికి పైగా ఆధార్ కార్డుల సవరణ రిజిస్ట్రేషన్లు నమోదు చేయించు కున్నారని ఆయన అన్నారు. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల నుండి ప్రజలు తరలిరావడంతో వారికి అనుగుణంగా ఏడు



ఆధార్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసి వచ్చిన ప్రజలందరికీ ఆధార్ కార్డు లోని సవరణలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిటి డానియల్ వెంకటేశ్వరరావు, చర్ల డి టి రాజు, నాలుగు మండలాల ఆర్ ఐ లు, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**–సింగరేణి ప్రభావిత ప్రాంత మహిళలకు సువర్ణ అవకాశం**

**–కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–**

సింగరేణి యాజమాన్యం వారు తేనెటీగల పెంపకంపై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ అందించి సంబంధిత పరికరాలతో ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. జీకేఓసీ, వీకేఓసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల నిర్వాసితులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సూచనల మేరకు జీకేఓసి, వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు పెనగడప,



రామవరం, రుద్రంపూర్, ధన్ బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి, రాంపురం, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్, ప్రశాంతి నగర్ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన మహిళలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లో ఈనెల 16వ తేదీ లోపు అప్లికేషన్లు అందించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్: 8106811836 చేయాలన్నారు.

# ప్రాంగణ నియామకాలలో 41 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భారతదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సంస్థ టెక్ స్కై సోమవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 41 మంది ఐ.టి. రిక్రూటర్స్ మరియు బెంచ్ సేల్స్ రిక్రూటర్స్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాటాడుతూ అమెరికా వంటి దేశాలకు నిపుణులను ఎగుమతి చేయట ంలో తమ వంతు గా కృషి చేస్తున్న టెక్ స్కై సంస్థలో తమ విద్యా ర్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు.వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట కమ్యూనికేషన్ టెస్ట్లో 64 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 41 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో యమ్.బి.ఎ. కు చెందిన 9 మంది విద్యార్థులు కాగా మిగిలిన 32 మంది వివిధ విభాగాలకు చెందిన బి.టెక్. విద్యార్థులు ఉన్నారని వారు తెలిపారు.ఖమ్మం ఐ.టి. హబ్లో గత కొన్ని సంవత్సరాలుగా నడపబడుతున్న టెక్ స్కై సంస్థ లో తమ కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం, హైదరాబాద్ కు పోటీగా ఎదుగుతున్న ఖమ్మం లో తమ కళాశాల విద్యార్థులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. అమెరికా కేంద్రంగా కలిగి హైదరాబాద్, ఖమ్మం మరియు రాష్ట్రంలో శాఖలు కలిగి ఐటి మరియు నాన్ ఐటి సేవలు అందిస్తున్న టెక్ స్కై తమ కళాశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎంపికైన విద్యార్థులు యమ్.యన్.సి. సంస్థలకు దీటుగా సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టెక్ స్కై సీనియర్ హెచ్.ఆర్. యస్. రవితేజ, హెచ్.ఆర్. యన్. దుర్గాప్రసాద్, ఇమిగ్రేషన్ స్పెషలిస్ట్ టి. నరేష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 14 :**

మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం రోడ్డులో నివాసము ఉంటున్న నిరుపేద కుటుంబానికి చాపల సీత నాగరాజు దంపతులు చాపల సీత కి ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ 5000. రూపాయలు 50 కేజీల బియ్యం కూరగాయ ఇవ్వడం జరిగింది అనంతరం వారికి వారు ఇందిరమ్మ ఇళ్ళని కూడా ఇప్పించే విధంగా బాధ్యత తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు



హామీ ఇచ్చారు మంత్రి పొంగులేటి యూత్ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సహాయం చేసినట్లు వారు మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాప బత్తిని నగేష్ గుమ్మడిదల ప్రవీణ్ మండలి సుబ్బారావు కిన్నెర నాగరాజు షేక్ ఈసూబు కంచ పోగు ఉపేందర్ షేక్ షెమ్ముల షేక్ మస్తాన్ తమ్మిశెట్టి దుర్గారావు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆధార సేవలను సద్వినియోగం చేసుకోండి ఎమ్మార్వో మణిధర్.

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**



మణుగూరు వాసవి నగర్ గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు.ఈ ఆధార్ కేంద్రం ఈనెల 15,16,17 తేదీల్లో నిర్వహించబడును. ఆధార్ కార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, మండల ఎలాంటి రుసుము చెల్లించకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అశ్వాపురం తాసిల్దార్ మణిధర్ సూచించారు .

## కార్యకర్తలకు అండగా ఉంటా...

**–టిఆర్ఎస్ నాయకులు సంజీవ్ నాయక్**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**



ఇల్లందు నియోజకవర్గ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఇటీవల టిఆర్ఎస్ లో చేరిన సంజీవ నాయక్ అన్నారు. సూర్యాపేటలోని సంజీవ నాయక్ స్వగృహానికి ఇల్లందు నియోజకవర్గ నాయకులు కొందరు వెళ్లారు. ఈ సందర్భంగా వారు సంజీవ్ నాయక్ తో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో నుండి పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి తాము అహర్నిశలు కృషి చేస్తామని వారు సంజీవ్ నాయక్ తో చెప్పారు. దీనికి ఆయన సమాధానం ఇస్తూ కష్టంలో ఉన్న కార్యకర్తలకు తాను ఎల్లవేళలా ఉండి ఆదుకుంటానని అన్నారు. సంజీవ్ నాయక్ ను కలిసిన వారిలో టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి నాయకులు, లలిత్ కుమార్ పాసి, టేకులపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీమల సత్యనారాయణ, నారపాక వసంత్ కుమార్, ఇల్లందు నాయకులు సనా రాజేష్,ఇమ్రాన్, ఉపేందర్, సుందరగిరి శ్రీను, ఎండి రఫీ, నారపాక యాకయ్య ఉన్నారు.

## హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తనతో సహజీవనం చేసిన హస్లీ నీ అడ్డు తొలగించుకోవాలని హత్య చేసిన భూక్యా మదన్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో వైరా ఏసిపి రెహమాన్ సిఐ సాగర్ స్థానిక ఎస్సై సురాజ్ హస్లీ హత్యకు సంబంధించిన వివరాలను విలేకరులకు సమావేశంలో వెల్లడించారు. కామేపల్లి మండలానికి చెందిన భూక్య మదన్ హస్లీ ఇద్దరూ ఒకే గ్రామానికి చెందినవారు వీరిద్దరి మధ్య అక్రమ సంబంధం పెట్టుకొని సహజీవనం చేస్తూ గత కొన్నేళ్ల క్రితం కొనిజర్ల మండలంలోని విక్రం నగర్ గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నరు.హస్లీ కి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మదన్ తనకు వారసత్వం కావాలని ఆలోచనతో మండలంలోని మరొక యువతని వివాహం చేసుకున్నాడు. ఆమెకు, హస్లీ మధ్య పలుమార్లు ఘర్షణలు చేసుకున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలోనే హస్లీ ని అడ్డు తొలగించుకునేందుకు కుట్రపూరితంగా ఆలోచించినా మదన్ భార్యను చేతబడి చేసి సంపుదామని అందుకు ప్రణాళికను రచించానని చెప్పి హస్లీ,తన ఇద్దరి స్నేహితులైన కొనిజర్ల గ్రామానికి చెందిన చల్లా నాగేశ్వరరావు బసాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి నరసింహారావు తో కలిసి కోదాడ సమీపంలో వున్న అడవి ప్రాంతానికి వెళ్లి హస్లీనీ గొంతు నులిమి హత్య చేసినట్లు తెలిపారు.హత్య చేసిన సంఘటన విదాతమే.హత్యకు సహకరించిన ఇద్దరినీ త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఏసిపి రెహమాన్ అన్నారు.

# ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి 'పొన్నం'**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మొన్న వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ సంఘం డివిజన్ వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడం లేదన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పాలకులు నిర్వీర్యం చేయడం పట్ల కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని సీతారామ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శీను, వత్సవాయి జానకిరాములు, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శవంతో సబ్ స్టేషన్ ముందు ధర్నా...

**– కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్.**

**– ముత్తమ్మకు కుటుంబానికి న్యాయం చేయాలని కస్నా తండావాసులు..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

విద్యుత్ ఘాతంతో గురైన మహిళ శవంతో కాస్నా తండ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు మండలంలోని పల్లెగూడెం సబ్ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్నారు. కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన కారులు డిమాండ్ చేస్తున్నారు.ఒక దశలో అందులోనకారులు సబ్ స్టేషన్ లోకి చొరబడి తలుపులను ధ్వంసం చేశారు. అందోళన కారులను పోలీసులు అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది.కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ,డిఈ ల పై చర్యలు తీసుకోవాలని సిపిఐ సిపిఎం, బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం శవంతోనే ఖమ్మం టూ మహబూబాద్ రహదారిపై ధర్నా చేస్తున్నారు. పోలీసులు ఆందోళన కారులను అదుపు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ నాయకులు రామ్మూర్తి నాయక్, పుచ్చకాయల సుధాకర్ సిపిఎం నాయకులు సంద్ర ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాపా నాయక్ ఇతర పార్టీలో చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఆఫీస్ సబార్డినేట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ ను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులు జూలై 18 సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన 18 నుండి 45 ఏళ్ల లోపు ( 01 జూలై 2025 నాటికి)మహిళలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. అర్హతకు సంబంధించిన పత్రాలను దరఖాస్తుకు జత చేసి స్థానిక కేజీబీవీ పాఠశాలలో సమర్పించవలెనని తెలిపారు.

# సింగరేణి(కారేపల్లి)కామేపల్లి రోడ్డులో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును..

**–యాష్ లారీ డి. పలువురు ప్రయాణికులకు గాయాలు..**

**–పోలీసులు 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి జూలై 14)మండలం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్ లో కారేపల్లి కామేపల్లి ఆ రెండు బి రోడ్డు దగ్గర ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులు ఢీ కొట్టిన లారీ.. ఇద్దరు ప్రయాణికులకు గాయాలు.. ఇద్దరు ప్రయాణికులను దింపేందుకు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సు.. అందరికీ తీవ్ర గాయాలు.. ఆర్టీసీ డ్రైవర్ కూడా గాయాలైనవి. ప్రయాణికులను దింపేందుకు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనడంతో ఇద్దరు ప్రయాణికులతో పాటు ఆర్టీసీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది .పోలీ సులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం వైపు నుండి ఇల్లెందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కామేపల్లి స్టేజీలో ప్రయాణికులను దింపేందుకు ఆగింది. దీంతో వెనుక నుండి వేగంగా వస్తున్న యాష్ లారీ అదుపుతప్పి ముందున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ అంజితో పాటు ప్రయాణికులు రమాదేవి, శ్రీవిద్య భూక్యశౌర్య, సీతకు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో ప్రమాద స్థలానికి చేరుకున్న కామేపల్లి, సింగరేణి(కారేపల్లి) పోలీసులు క్షతగాత్రులను 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ బి.ఉపేందర్ తెలిపారు. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

# అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

**– అసహనం వ్యక్తం చేసిన తాసిల్దార్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని దరఖాస్తు దారుల సమస్యలపై చెర్చించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.... దరఖాస్తుదారుల తమ పరిధిలోని సమస్యలు పరిష్కరించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అస్తవ్యస్తంగా బైక్ల పార్కింగ్**

తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాల నిలపడం పట్ల తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి అసహనం వ్యక్తం చేశా రు. ద్విచక్ర వాహనాలు ఆవరణంలో వుంటున్నాయని దానికి సంబం ధించిన వ్యక్తులు కనిపించకపోవడంతో కార్యాలయం ఆవరణంలో పార్కి ంగ్ చేసి వాహనదారులు బయటి పనులకు వెళుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. అస్తవ్యస్తంగా ద్విచక్ర వాహన నిలపడడంతో పలు సమస్యలపై కార్యాలయానికి వచ్చే వారికి, తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందని తహసిల్దార్ సూర్యనారాయణ మూర్తి తెలిపారు. కార్యాలయ ఆవరణంలో ఒక క్రమ పద్ధతిలో వాహనాలు నిలపాలని అనవసరమైన వాహనాలను నిలపకూడదని పలుమార్లు హెచ్చరించిన వాహనదారులు అలాగే వ్యవహరిస్తున్నారని తాసిల్దార్ అసహనం వ్యక్తం చేశారు. ఇతరులకు ఇబ్బంది లేకుండా ద్విచక్ర వాహనదారులు వ్యవహరించాలని అయన కోరారు. వాహనదారులు కార్యాలయంలో అనవసరంగా వాహనాలను పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో

# 1లక్ష 35వేల ఆర్థిక సాయం పెద్ద ఎత్తున ఆర్థికసాయం

**–వైద్య ఖర్చులనిమిత్తం 78.500 నగదు.మరో రెండు కుటుంబాలకు 56,500నగదుఅందజేత..మొత్తం 1లక్ష 35వేల ఆర్థిక సాయం**

**వైరా సూర్య మేజర్ న్యూస్::–**



వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించారు. ఆర్యవైశ్యులందరూ సంయుక్తంగా తమ తమ వంతు ఆర్థిక విరాళాలను సేకరించి బాధిత కుటుంబాలకు అందజేశారు కొంతకాలంగా .అనారోగ్యంతో బాధ పడుతున్న కొల్లా రామారావు కుటుంబానికి వేల 78,500 రూపాయలు, రాయల శ్రీనివాసరావు కుటుంబానికి 46,500 నగదుతో పాటు మిట్టపల్లి నాగేశ్వరరావు వైరా బ్రాహ్మణపల్లి వారి మనవరాలు విద్య అవసరత నిమిత్తం 10వేల రూపాయలు ఆర్యవైశ్య దాతల సహకారం తో అందజేసినారు .. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయ కులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, , ఆర్య వైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ వైద్య విద్య తోపాటు కుటుంబ ఆర్థిక నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్యవైశ్య కుటుంబాల పరిస్థితులు తమ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ఆర్థిక విరా ళాలు సేకరించా మన్నారు.. ఆర్యవైశ్యులందరూ చైతన్యవంతులుగా వ్యవహరిం చి బాధిత కుటుంబాలకు తమ వంతుగా ఎంతోకంత సాయం అందించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. ఆర్థిక విరాళాలు అందించిన ఆర్యవైశ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు , మిట్టపల్లి సత్యంబాబు, కొణతలపల్లి వెంకట సుబ్బారావు వజి నేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాద్ రావు, గజ్జల కృష్ణమూర్తి, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, నాళ్ల గంగాధర్, మిట్టపల్లి నాగేంద్రబాబు, శివ నాగభూషణం, కృష్ణ, కొమిరిశెట్టి శ్రీధర్, కోడుమూరు రవి కొప్పురావూరి శబరినాథ్, కొల్లా రాంబాబు, పట్టణ సంఘం అధ్యక్షుడు దార వెంకటకృష్ణ జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, కాజా కృష్ణమూర్తి, మాలే ఉదయ్ తేజ, అనుములు రాజేష్, మిట్టపల్లి విజయకుమార్, తెల్లాకుల సందీప్, సముద్రాల మురళీకృష్ణ, చల్లా వెంకటరమణ, గ్రంధి విశ్వేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన.....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-35 కోట్లతో సుబ్లేడ్ గ్రామ అభివృద్ధికి చర్యలు
-అర్హులందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
-తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు.పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లేడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లేడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు.పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, నేటి నుంచి 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు.22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెంట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# 33 గ్రామాలకు ఒకే పశు వైద్యురాలు

- గ్రామాలలో అందని పశు వైద్యం
- ఇబ్బందులకు గురవుతున్న పాడి రైతులు.




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో పశువైద్యుల కొరతతో పాడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాలలోని పశు వైద్యశాలలు పాడుబడి శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామాలలోని పాడి రైతులకు సరైన పశు వైద్యం అందడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మూడు పశు వైద్య శాలలు ఉన్నాయి. పాత కారాయి గూడెం, బయన్నగూడెం, మండల కేంద్రమైన పెనుబల్లిలో వైద్యశాలలో ఉన్నాయి. పాత కారాయి గూడెం, బయన్న గూడెంలో ఏడాది కాలం నుండి పశువుల వైద్యులు లేక సరైన పశు వైద్యం అందక పాడి రైతులు అనేక అవస్థలకు గురవుతున్నారు. మూడు వైద్యశాలలకు కాను కేవలం పెనుబల్లి మండల కేంద్ర పశు వైద్యశాలలోని ఒక వైద్యురాలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలం సీజన్లో పశువులకు, గొర్రెలకు, మేకలకు ఇతర జంతు జీవాలకు అనేక రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. కానీ సరైన వైద్యులు లేక అట్టి పోస్టు ఖాళీగా ఉండటం కేవలం ఒకే ఒక్క వైద్యురాలు విధులు నిర్వహించడం కష్టంగా మారింది. దూరప్రాంత రైతులు పశు వైద్యానికి ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటున్నారు. మండలంలో గేదెలు, ఎద్దులు, ఆవులు 24 వేలు ఉన్నాయి. గొర్రెలు, మేకలు 25 వేలు ఉన్నాయి. ఇళ్లలో ప్రజలు పెంచుకునే కోళ్లు 50 వేల వరకు ఉన్నాయి. ఇంటి యజమానులు ఇష్టంగా పెంచుకునే కుక్కలు, పిల్లులు ఐదు వేల వరకు ఉన్నట్లు పశు సం వర్ధక శాఖ లెక్కలు తెలుతున్నాయి. పశు వైద్యులు లేక పెంపకం దార్లు పశువులకు, గొర్రెలు, మేకలు ఇతర వాటికి జబ్బులు చేస్తే మండల కేంద్రం లోని వైద్యురాలి పైనే ఆదారపడవలసి వస్తుందని పెంపకం దార్లు ఆవేదన చెందుతున్నారు. ఒక్క వైద్యురాలు మాత్రమే ఉండటంతో ఆయా గ్రామాలలో పశువులకు జబ్బు చేస్తే మండల కేంద్రం నుండి వెళ్లి చికిత్స అందించాలని పెనుబల్లి పశు వైద్యురాలు సృజన తెలిపారు. మందుల కొరత లేదని అన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా 'శ్వేత'



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా మండల కేంద్రంలోని స్థానిక సైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఏ. శ్వేత ఎంపిక అయ్యారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస సంస్థ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన శిక్షణలో శ్వేత పాల్గొన్నారు. జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం వంటి అంశాలతో పాటు విద్యార్థుల్లో కెరియర్ గైడెన్స్, యువత లో పర్సనాలిటీ మేనేజ్ మెంట్, వయోజనుల్లో వృత్తిపరం అయిన మరియు వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ శిక్షణ ఉపకరిస్తుందని శ్వేత తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ఇంపాక్ట్ ఫౌండేషన్ కు, నిపుణుడు గంపా నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫౌండేషన్ గత కొన్ని ఏళ్లుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు, మహిళలకు ఉచితంగా శిక్షణలు అందిస్తూ ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా ప్రిన్సిపాల్ శ్వేత ఎంపిక పట్ల సైన్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

# ఘనంగా బీసీ నేత నారాయణవరపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు ఆ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం,కొత్తగూడెం ,అశ్వరావుపేట, సత్తుపల్లి నియోజకవర్గంలో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలుచోట్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా వృద్ధులకుల వికలాంగులకు చిన్నారులకు యాచుకులకు అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించారు. పలు వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి మహిళలకు చీరలు అందించారు. విశేషమేమిటంటే శ్రీనివాస్ కేక్ కటింగ్ లకు శాలువాలకు ఫ్లెక్సీ లకు ఆడంబరాలకు దూరంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పేరం నాగబాబు యాదవ్,శ్రీనివాస్, సత్తుపల్లిలో మల్లెల శ్రీనివాస్ మరీదు ప్రసాద్ తో పాటుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేకమందిసంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంద రామలక్ష్మి, మంద లక్ష్మి ల నూతన ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనప్రియ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు శ్రీనివాసరావు, గూడా నరసయ్య శాస్త్రి, సంజీవరావు, పొమర్తి గంగాధర్, రాయల ప్రభావతి, మంద రేఖ తదితరులు పాల్గొన్నారు.

# అత్మీయ భరోసాకు ఈజీఎస్‌తో లింక్ వద్దు

-కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై 14)రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయకూలీలకు ఇచ్చే ఇందిర అత్మీయ భరోసాకు ఈజీఎస్ పనితో సంబంధం పెట్టవద్దని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి భరత్ నగర్‌కాలనీలో వ్యవసాయకూలీలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాగ్ధానం చేసినట్లుగా భూమిలేని పేదలందరికి రూ.12వేలు అందించాలన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, వారి పేర్లను గోప్యంగా ఉంచటంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని కోరారు.




పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, ముఠామేస్త్రి తొగర ఉప్పమ్మ, సోమందుల నిర్మల, కోపుల సుజాత, రాయల రాంబాయి, తొగరు సుజాత, తొగరు రోశమ్మ, అనంతగిరి హైమ, తులసిమొగ్గ శ్రీరాములు, బేతమల్ల ఎల్లయ్య, కృష్ణ, సాంబ, జనార్ధన, చంద్రకళ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**- కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన పేదింటి బిడ్డ అత్యవసర చికిత్స కోసం దగ్గరుండి హాస్పిటల్ లో చేర్పించిన రామసహాయం , - గతంలో మంత్రి పొంగులేటితో కలిసి ఆ కుటుంబానికి పరామర్శ.. మంత్రి సూచనలతో హైదరాబాద్ లో సత్వర చికిత్సకు చర్యలు**

ఖమ్మం (సూర్య బ్యూరో):

గిరిజన తండాకు చెందిన ఓ పేదింటి బిడ్డకు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు హైదరాబాద్ లోని కార్పొరేట్ హాస్పిటల్ లో దగ్గరుండి చేర్పించి, వైద్య సిబ్బందికి సూచనలు చేసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈనెల మూడో తేదీన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కూసుమంచి మండలం ధర్మ తండా పర్యటనకు వెళ్ళినప్పుడు.. మంచంలో అచేతన స్థితిలో ఉన్న సింధు పరిస్థితిని కళ్లారా చూసి మంత్రి, ఎంపీ స్పందించారు. ఈమె తండ్రి ఇటీవల చనిపోవడం, వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేదని తల్లి గోడు వెల్లబోసుకోగా.. దగ్గరుండి చికిత్స చేయిస్తామని ఆరోజు మంత్రి పొంగులేటి అభయమిచ్చిన విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం..ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా వెళ్లి హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బందితో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని కోరారు. తదుపరి వైద్యంపై సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. కావాల్సిన మందులు కూడా ఇప్పించి, ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని బాధితురాలి కుటుంబ సభ్యులకు సూచించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.



## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

-త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ

-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది

-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

-టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ ఆధ్వర్యంలో

మంత్రి పొంగులేటి కి వినతి

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్



మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్, టి. ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత, మందుల ఉపేందర్,హరీష్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కత్రిశ అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, మోహన్, గోవిందు, వంగూరి ఈశ్వరి, తిరుపతిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ , సాయి, సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు,ఎస్.డి యాదగిరి, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, వేణుగోపాల్, పి.వి. సునీల్, సతీష్, సాయి కార్తీక్, గణేష్, మురళి, కళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బానోత్ కిషన్ నాయక్

ఖమ్మం (సూర్య బ్యూరో):



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవిత పై అనుచితంగా మాట్లాడి సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఉదాహరణలు చెప్తున్నా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు ఖమ్మం ఏ.సీ.పి ని కలిసి తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని కంప్లైంట్ ఇచ్చిన తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, మల్లన్న బీ.సీ సమాజానికి దూరం పోతున్నాడని, బీ.సీ లు నమ్మడం లేదని బీ.సీ లు కవితకు దగ్గరవుతుండడం ఓర్వలేక బీ.సీ లను దూరం చేయాలని బీ.సీ లకు రాష్ట్ర అధికారం రావడం ఇష్టం లేని తీన్మార్ మల్లన్న కవితను నువ్వు బి.సి వా బి.సి ఉద్యమంతో నీకు ఏమి సంబంధం అని కంచం పొత్తు, మంచం పొత్తులేవని, అవహేళనగా నేను మాట్లాడుతున్నది ఆడబిడ్డతో అని ఆలోచన లేకుండా మహిళల పట్ల గౌరవం లేని మల్లన్న బేషరతుగా కవితకి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చందు, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య

**- కుటుంబ కలహాలే కారణమన్న అతని సోదరుడు**

మధిర, సూర్య మేజర్ న్యూస్ :



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్న ఘటన సోమవారం మధిర పట్టణంలో ఓ లాడ్జిలో చోటు చేసుకుంది. హైదరాబాద్ యూసఫ్ గూడకు చెందిన కత్తి బాబ్జి (60) కుటుంబ కలహాలతో అతని భార్య తనను దూరంగా ఉంచడం వల్ల మనస్థాపానికి గురై హైదరాబాదు నుండి మధిర వచ్చి లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుని సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పోలీసులు మృతదేహాన్ని స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### చెరువులో కుంటల్లో మట్టి అక్రమ తవ్వకాలు అపాలని ధర్నా..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి( కారేపల్లి జూలై 14) సింగరేణి కారేపల్లి పెద్దచెరువు, గ్రామం చూట్టూ వున్న కుంటలలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారని వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కారేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులు గ్రామస్తులు ఈ ధర్నా పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు మట్టి పేరుతో అక్రమార్కులు యదేచ్చగా పెద్దచెరువు, కుంటలలోని మట్టిని అమ్ముకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో పెద్ద గుంతలు తీయటంతో అవి ప్రమాద భరితంగా మారి మత్స్యకారులను ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చెరువు కబ్జాతో కుచించుక పోయిందని,అక్రమ మట్టితవ్వకాలతో మత్స్యకారులకు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. వెంటనే మట్టి తోలకాలు ఆపటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దీనికి సంబంధించి వినతిపత్రాన్ని తహసీల్దార్ అనంతుల రమేష్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో మత్స్యసహకారం సంఘం అధ్యక్షకార్యదర్శులు తురక సాంబయ్య, చింతల సంపత్‌కుమార్, తురక రాంబాబు, అక్కుల రామకృష్ణ, తురక నారాయణ, నాగరాజు, చింతల హన్మంతు, పిట్టల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ...

## -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.సింగరేణి మండలం గుడితండా గ్రామానికి చెందిన కొత్తూరి వీరమ్మ తనకు స్వాతంత్ర్య ఉత్సవాల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం జెడ్పీ కాలనీకు చెందిన సరికొండ జానకీ రామరాజు తమ ఇంటి నెంబర్ పై వేరే వారి పేరు వస్తున్నదని, తమ ఇంటి నెంబర్ పైన తమ పేరు వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం చీమల పాడు గ్రామానికి చెందిన పాటి అనంత రాములు సర్వే నెంబర్ 154/2 నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం వైఎస్ఆర్ కాలనీకు చెందిన బి.ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు,పది వేల జరిమానా

ఖమ్మం సూర్య లీగల్ న్యూస్
ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, పది వేల జరిమానా విధిస్తూ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి డి. రామ్ ప్రసాద్ రావు తీర్పు వెల్లడించారు. కోర్టు తీర్పుపై మృతిని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే,ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన హత్యాయత్నం కేసు విషయంలో రాజీ కావాలని ఖమ్మం నగరంలోని బికె బజారు ప్రాంతానికి చెందిన శివ అనే వ్యక్తి ని అదే ప్రాంతానికి చెందిన ఊట్లోజి నాగరాజు అలియాస్ నాగయ్య అనే నిందితుడు 2024 జనవరి 21న బయటకు తీసుకుని వెళ్లి కర్ర తో దాడి చేసిన ఘటనలో చికిత్స పొందుతూ శివ మృతి చెందగా స్థానిక పోలీస్ స్టేషన్ లో అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు అయింది.కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజు వు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున. బి. కృష్ణ మోహన్ రావు వాదించారు. దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ స్వామి, ప్రాసిక్యూ షన్ కు సహకరించిన సి డి ఓ యం. రామకృష్ణ, లైజన్ అధికారులు కె.శ్రీకాంత్, డి. నాగేశ్వరరావు, హోంగార్డు పాషా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# కల్లూరు అప్పయ్య, సంక్రాంతి చిత్రాలకు అంతర్జాతీయ అవార్డుల పంట



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :
ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు కొత్తపల్లి శేషు రచన దర్శకత్వం వహించిన కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 చిత్రాలకు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 అనే రెండు చిత్రాలకు గాను ఇంటర్నేషనల్ మలేసియా సినీ అవార్డ్స్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ రచయిత అవార్డు, ఉత్తమ దర్శకుని అవార్డు, ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డులు కొత్తపల్లి శేషుకి, ఉత్తమ నిర్మాత అవార్డు ప్రముఖ విద్యావేత్త, మీడియా అధినేత గుజ్జారి శ్రీధర్ బాబుకి, ఉత్తమ నటుడు అవార్డు ప్రముఖ యాంకర్, నటుడు మొగిలి గుణకర్ కి, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నల్లగట్ల కిశోర్ బాబుకి, ఉత్తమ నటి అవార్డులు మహేశ్వరీ నాయుడు, యామిని లకు ప్రకటించారు. త్వరలో సినీ ప్రముఖుల ద్వారా ఈ అవార్డులు విజేతలకు అందజేయనున్నట్లు మలేసియా ఇంటర్నేషనల్ అవార్డు కమిటీ తెలియజేసింది.
ఈ సందర్భంగా రచయిత దర్శకుడు కొత్తపల్లి శేషును, నిర్మాత గుజ్జారి శ్రీధర్ బాబు ను, మొగిలి గుణకర్ ను కిశోర్ బాబును, మహేశ్వరి, యామినిలను, కో డైరెక్టర్ రవి తోప్ ను, కెమెరా మెన్ ఉదయకుమార్, చందులను నగరానికి చెందిన పలువురు కళాకారులు, కళా సంస్థల ప్రముఖులు అభినందించారు. తమకు ఈ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావడానికి తమ టీమ్ వర్క్ కారణమని నిర్మాత శ్రీధర్ బాబు,కొత్తపల్లి శేషు మొగిలి గుణకర్, రవితోప్, కిషోర్ తదితరులు అన్నారు. ఈ అవార్డు ల కమిటీ కి ధన్యవాదములు తెలియజేస్తూ త్వరలోనే ఒక పెద్ద సినిమా కి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# హత్య చేసిన వ్యక్తి అరెస్ట్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
తనతో సహజీవనం చేసిన హస్లీ నీ అడ్డు తొలగించుకోవాలని హత్య చేసిన భూక్యా మదన్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో వైరా ఏసిపి రెహమాన్ సిఐ సాగర్ స్థానిక ఎస్సై సురాజ్ హస్లీ హత్యకు సంబంధించిన వివరాలను విలేకరులకు సమావేశంలో వెల్లడించారు. కామేపల్లి మండలానికి చెందిన భూక్య మదన్ హస్లీ ఇద్దరూ ఒకే గ్రామానికి చెందినవారు వీరిద్దరి మధ్య అక్రమ సంబంధం పెట్టుకొని సహజీవనం చేస్తూ గత కొన్నేళ్ల క్రితం కొనిజర్ల మండలంలోని విక్రం నగర్ గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నరు.హస్లీ కి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మదన్ తనకు వారసత్వం కావాలని ఆలోచనతో మండలంలోని మరొక యువతని వివాహం చేసుకున్నాడు. ఆమెకు, హస్లీ మధ్య పలుమార్లు ఘర్షణలు చేసుకున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలోనే హస్లీ ని అడ్డు తొలగించుకునేందుకు కుట్రపూరితంగా ఆలోచించినా మదన్ భార్యను చేతబడి చేసి సంపుదామని అందుకు ప్రణాళికను రచించానని చెప్పి హస్లీ,తన ఇద్దరి స్నేహితులైన కొనిజర్ల గ్రామానికి చెందిన చల్లా నాగేశ్వరరావు బసాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి నరసింహారావు తో కలిసి కోదాడ సమీపంలో వున్న అడవి ప్రాంతానికి వెళ్లి హస్లీని గొంతు నులిమి హత్య చేసినట్లు తెలిపారు.హత్య చేసిన సంఘటన విదితమే. హత్యకు సహకరించిన ఇద్దరినీ త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఏసిపి రెహమాన్ అన్నారు.

# పరశురామ్‌కి మహా నివాళి

## - పాల్గొన్న అతని స్నేహితులు...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....
చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు.కొంతమంది పదవ తరగతి స్నేహి తులు, అతని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వారు కలిసి ఆర్థిక సహాయం సేకరించి, స్నేహితుని కుటుంబానికి అందించారు. అంతేకాకుండా, వారు స్నేహితుని కుటుంబానికి ఓదార్పునిచ్చారు, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. అందరూ కలిసి రూ.40 వేలు మిత్రుడి భార్య కు అందజేసి తన స్నేహాన్ని చాటుకున్నారు.ధర్మతండా కు చెందిన పరశురామ్ అనే మిత్రుడు ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో చనిపోయాడు. అతనికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.కొడుకు సంవత్సరం క్రితం బైక్ ప్రమాదంలో చనిపోగా, కూతురు తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైంది. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని 1997-98 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి ఆదివారం ధర్మతండా లో పరశురామ్ చిత్రపటానికి పూలు వేసి గౌరవంగా నివాళులు అర్పించి స్నేహితుని భార్యను ఓదార్చారు. ఈ కష్ట సమయంలో మేము నీకు అండగా ఉంటామని, నీకు ఏ సహాయం కావాలన్నా చేయడానికి నా సిద్ధంగా ఉంటామని అన్నారు. స్నేహితునితో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసు కున్నారు. అనంతరం అతని కుటుంబానికి రూ.40 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు తారాచంద్, నాగేశ్వరరావు, తులసి రామ్ , కృష్ణ, రమేష్, లచ్చు, ఉపేందర్, శ్రీను, ఉపేంద్ర, షకీరా, సుశీల, లలిత,శ్రీను, గ్రామస్తులు బద్రు నాయక్, పూల్ సింగ్, వేణు, వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 17న కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి జూలై 14) మండలంలోని దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 17వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అమ్మకాలు, లడ్డుపులిహోర అమ్మకాలు, పుట్నాలు, పేలాలు అమ్మకాలు, కొబ్బరిచిప్పలు ప్రోగుకు, మిఠాయిలు అమ్మకాలు, ఐస్ అమ్మకాలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమితి గాను వేలంలో పాల్గనువారు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపోటదారులకు లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో 17వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స విజయవంతం




## వైద్య సిబ్బందిని సన్మానించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేసే వైద్యులు ఓ మహిళకి లేప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా తొలిసారి నిర్వహించిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సను లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వెంకట్ తో కూడిన వైద్యుల సిబ్బంది విజయవంతంగా నిర్వహించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను ఆయన శాలువాలతో సత్కరించిన అనంతరం మాట్లాడుతూ బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన పేరు మాల్ల రమణకు పిత్తాశయంలో రాళ్లు ఉండడంతో రూ 2 లక్షలు ఖర్చయ్యే శస్త్ర చికిత్సను చేయించుకునే స్తోమత లేకపోవడంతో వారు ఏరియా వైద్యశాల పర్యవేక్షకుడు రామకృష్ణను సంప్రదించగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద తొలి లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించగా అది విజయవంతమైనట్లు ఆయన అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే అమాయక గిరిజనులు సరియైన అవగాహన లేక ఇటువంటి భయంకరమైన వ్యాధులతో ఇబ్బందులు పడుతుంటారని, అందుకు వైద్య సిబ్బంది అటువంటి వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయని అందుకు ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డ్యూటీ డాక్టర్లు 24 గంటలు ఆస్పత్రిలో ఉండే రోగులకు వైద్య సేవలు అందించాలని, గోదావరి వరదలు కూడా పెరగవచ్చని ముంపు ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు చేసే ఇప్పటినుండి ప్రణాళికలు రూపొందించుకోని సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వెంకటరాజ్, డాక్టర్ నికిత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీని బలోపేతం చేద్దాం

## అనునిత్యం ప్రజా శ్రేయస్సుకై పోరాటం

## ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – పట్టణంలోని 30 డివిజన్‌లో సోమవారం సిపిఐ పార్టీ శాఖ మహాసభను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు మాజీ కౌన్సిలర్ కళ్యాణి అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలను నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజా శ్రేయస్సు ముఖ్యమని పోరాడే జెండా సిపిఐ దేనని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఏ ఎన్నికల ల్లో నైనా సిపిఐ పార్టీ సత్తా చాటుతూనే వస్తుందన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కూనమనేని గెలుపులోను కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్ల పాత్ర గ ఘననీయమైనదని కొనియాడారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో సిపిఐ పార్టీ నిరుపేదల పక్షాన నిలబడి వేల మందికి ఇళ్ల స్థలాలను పంచిన ఘనత ఉన్నదన్నారు. కార్మిక హక్కుల చట్టాలను కాపాడుతూ ఎల్లవేళలా కార్మిక శ్రేయస్సు ముఖ్యమని భావిస్తూ పనిచే బలమైన నాయకత్వాన్ని కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన మరోసారి గణ స్వరంతో చెప్పసాగారు. నూతనంగా ఎన్నికైన శాఖ సభ్యులకు నాణ్యమైన రాజకీయ సలహాలను అందించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా నూతన శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. శాఖ కార్యదర్శిగా గుమ్మడవెల్లి దుర్గారావు, సహాయ కార్యదర్శులుగా అమన్, స్వర్ణలత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఓర్సు మల్లయ్య లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, పోతు పురుషోత్తం, చారి నేరెళ్ల రమేష్, ఈశ్వర్, పోలిశెట్టి రమేష్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు పండగ



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం 3ఇంక్లైన్ బంగ్లో ఏరియాలోని 3 ఇంక్లైన్ క్లబ్ నందు సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆషాడ మాస గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు జి.మధురవాణి మాట్లాడుతూ సేవా మహిళలు, లేడీస్ క్లబ్ మహిళాలందరూ గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించడం అభినందించదగిన విషయమని, ఆషాడ మాసంలో గోరింటాకును మహిళలందరూ పెట్టుకోవడం మన సంప్రదాయమని, మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి గోరింటాకు మంచిదని భావిస్తారని, అలాగే శరీరంలోని వేడిని తగ్గించడంలోను గోరింటాకు ఎంతగానో తోడ్పడుతుందని, గోరింటాకు పెట్టుకోవడం అలంకారప్రాయమే కాకుండా వారి నమ్మకాలను, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాడంలో ఈ కార్యక్రమమును జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సేవా అధ్యక్షురాలు వి.రమ, పద్మజా కోటిరెడ్డి, కొత్తగూడెం సేవా సెక్రటరీ వై.అనిత, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, అలాగే ఇల్లందు సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో విత్తనాలు చల్లిన రామవరం పాఠశాల విద్యార్థులు

## జిల్లాలో విస్తృతంగా విత్తనాల సేకరణ కార్యక్రమం.



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శనంలో, ప్రకృతి పరిరక్షణకు భాగస్వాములుగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో, ఇటీవల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విత్తనాల సేకరణ పై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆచరణాత్మకంగా తీసుకుంటూ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేకరించిన విత్తనాలను నేడు గరీబ్ పేట్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో జల్లడం జరిగింది.విద్యార్థులు స్థానికంగా సేకరించిన టేకు, చింత, గానుగ, వేప, పనస విత్తనాలను ప్రత్యేకంగా ఎంపిక చేసి వాటిని అటవీ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా పునరావాసం చేయాలని దృష్టితో చల్లారు. వర్షాకాలాన్ని అనుకూలంగా భావించి, విత్తనాల అభివృద్ధికి సహాయకంగా ఉండే ప్రదేశాలను అటవీ శాఖ సహకారంతో గుర్తించి అక్కడ చల్లడం జరిగిందని రామవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ బాబు, శంకర్, ఇతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఈత పోటీలకి ప్రవేశాలు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 19,20 తేదీలలో జీహెచ్ఎంసీ బాలయోగి స్టేడియం హైదరాబాద్ లో జరిగే సబ్ జూనియర్, జూనియర్ రాష్ట్ర స్థాయి ఈత పోటీలో పాల్గొనే జిల్లా క్రీడాకారులు వాళ్ళ పేర్లను ఈ నెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు కొత్తగూడెం సి. ఇ. ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ వద్ద నమోదు చేసుకోగలరని ఖమ్మం భద్రాద్రి జిల్లాల స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రెటరీ హనుమంత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈపోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2008 నుంచి 2014 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు.ఇతర వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9908053539, 9866923395.

# బూత్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు..

## అవగాహన కల్పించిన తాసిల్దార్ భగవాన్ రెడ్డి..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితా సవరణ, స్పెషల్ ఇంటెన్సివ్ సర్వేపై పై శిక్షణ నిర్వహించారు. ఈ క్రమంలోనే జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ భగవాన్ రెడ్డి తో పాటు మండల అభివృద్ధి అధికారి బి రెడ్డి రవీంద్రారెడ్డి, ఎలక్షన్ డిటి హుస్సేన్, 52 మంది బూతులు అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణం ఆగదు...

## తేల్చి చెప్పిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) స్థానిక బస్టాండ్ ఆవరణంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి లీజుకు ఇచ్చిన ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని ఆపేయాలని స్థానికులు గత 15 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం బస్టాండ్ వద్దకు చేరుకొని దీక్ష చేపట్టిన యువకులతో ఆయన కాసేపు మాట్లాడారు. ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపలేమని రిలే నిరాహార దీక్ష చేపడుతున్న యువకులకు తేల్చి చెప్పారు. నిర్మాణం ఆపటం తన చేతులలో లేదని యధావిధిగా నిర్మాణం కొనసాగించి బస్టాండ్ అభివృద్ధికి త్వరలోనే కృషి చేస్తానని ఆయన యువకులకు తెలపడంతో నిరాహార దీక్షలు చేపడుతున్న యువకులు, స్థానికులు, పెట్రోల్ బంకు ఏర్పాటుకు ససేమిరా ఒప్పుకునేది లేదని పెట్రోల్ బంకు నిర్మాణాన్ని ఆపేసి బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జారెను కోరారు. పెట్రోల్ బంకు నిర్మాణం విషయంలో ఆర్టీసీ సంస్థ వారి పనులను వారు చేపడతారని నిర్మాణాన్ని ఆపడం ఎట్టి పరిస్థితుల్లో కుదరదని ఎమ్మెల్యే జారె తెలిపారు.

# రూ. 3.32 కోట్ల విలువ గంజాయి కాల్చివేత..



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లలో పలు కేసుల్లో పట్టుకున్న 664 కేజీల గంజాయిని సోమవారం దహనం చేశారు. కాంట్రాబ్యాండ్ డిస్పోజల్ అధికారి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ హౌజ్ అధికారులు వారి వద్ద వివిధ కేసుల్లో నిల్వ ఉన్న గంజాయిని తీసుక వచ్చి తల్లేడ మండలం గోపాల్‌పేటలో ఉన్న ప్రభుత్వ అమోదిత ఏడబ్ల్యుఎం కన్సల్టింగ్ లిమిటెడ్‌లో దాహనం చేశారు. కొత్తగూడెం జిల్లాలోని 482 కేజీలు, ఖమ్మం జిల్లాలో182 కేజీలు గంజాయి దాహనం చేసారు. వాటి విలువ రూ. 3.32 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. గంజాయి దాహనం ఘటనలో డిప్యూటీ కమిషనర్ తో పాటు ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 15, జూలై, 2025

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎస్సై స్థాయి కిషోర్ రెడ్డి..



దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పేకాట ఆడుతున్న స్థలానికి చేరుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మూడు ద్విచక్ర వాహనాలను, రూ 1800 లను, పేకలను స్వాధీనపరుచుకున్నారు ఈ క్రమంలోనే పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిషోర్ రెడ్డి తెలిపారు.


## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరలోనే అమలు చేపిస్తాం

### పిఆర్‌టియు సంఘ నాయకులు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – త్వరలోనే ఉపాధ్యాయులకు పిఆర్సి , పెండింగ్ బిల్లులను ఇప్పించే బాధ్యతను పిఆర్‌టియు తీసుకుంటుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పూణెం నరసయ్య అన్నారు. సోమవారం జడ్పీహెచ్ఎస్ సులానగర్ పాఠశాలలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన కలిగిన అతిపెద్ద సంఘం పిఆర్‌టియు నని ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు మేలు కలిగే నిర్ణయాలను సాధించే విధంగా మన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ , భాస్కర్, రాష్ట్ర నాయకురాలు విజయనిర్మల, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, టేకులపల్లి మండల నాయకులు రమణ, ఇల్లందు మండల అధ్యక్షులు రమేష్, ఇల్లందు మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీను, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవదాసు, పాఠశాల సిబ్బంది స్వరూప, శ్రీ లక్ష్మీ, మురళీధర్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, బాలు, శ్రీను, సి ఆర్ పి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వెలిసిన మావోయిస్టు పోస్టర్లు




టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని సిద్ధారం గ్రామ సమీపంలో గల నాజోగు నాగారం గ్రామంలో ఆత్మ పరిరక్షణ పేరుతో మావోయిస్టు కరపత్రాలు వెలిసినట్టు గ్రామస్తులు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు ఉస్మాన్ ఖాన్‌కు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డ్

### ఈ నెల 20న హిందూపురంలో పురస్కార ప్రదానం



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రముఖ కాలమిస్టు, కవి, రచయిత, అనువాదకులు యండి. ఉస్మాన్ ఖాన్‌కు ప్రతిష్టాత్మక గిడుగు వెంకట రామమూర్తి జీవన సాఫల్య జాతీయ సాహితీ సేవా పురస్కారం – 2025 ప్రకటించారు. ఈ నెల 20వ తేదీన హిందూపురంలోని సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్ లో భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్ కు ఈ అవార్డును అందజేయనున్నారు. తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించుకున్న గిడుగు వెంకట రామమూర్తి స్మరణలో ప్రతీ సంవత్సరం ఈ అవార్డు అందజేస్తుంటారు. యండి. ఉస్మాన్ ఖాన్ తమ రచనల ద్వారా తెలుగు, ఉర్దూ, భాషల్లో అనేక సామాజిక సమస్యలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉస్మాన్ ఖాన్ గత మూడున్నర దశాబ్దాలుగా తెలుగు, ఉర్దూ, భాషల్లో సాహిత్యరంగానికి సేవలందిస్తున్నారు. సమకాలీన సామాజిక అంశాలపై విశ్లేషణాత్మక కాలమ్స్, కవిత్వం, పత్రికా రచనలు చేశారు. ఆయన విశిష్ట సేవలను గుర్తించి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ, సత్యసాయి రచయితల సంఘం, అఖిల భారత షహీద్ టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ, ప్రముఖ గజల్ దిగ్గజం గజల్ శ్రీనివాస్, ఆచార్య రవిశంకర్ గురూజీ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మెళవాయి గోవిందరెడ్డి, విశ్వవిజ్ఞాన విద్యాపీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా, ప్రముఖ సంఘ సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ తదితరులు పాల్గొంటారు. జస్టిస్ గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్‌కు అవార్డు ప్రదానం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఉస్మాన్ ఖాన్ ను పలువురు అభినందించారు.

## సింగరేణి గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ



### ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో పనిచేస్తున్న ఫారెస్ట్ విభాగం పరిధిలోని గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసి, పంపిణీ చేసేందుకు కృషిచేసిన సీఎంపిఎఫ్ అధికారులకు,ఫారెస్ట్ విభాగం అధికారులకు ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేట్‌లోని చిల్డ్రన్ పార్క్ వద్ద ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే దబ్బు కిష్టాపర్ల సమక్షంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్డేట్ కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు దపాలుగా సీఎంపిఎఫ్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళనల చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే సీఎం పిఎఫ్ అధికారులు మరియు సింగరేణి ఫారెస్ట్ అధికారులు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో ఆన్లైన్ ద్వారా సీఎంపిఎఫ్ సమాచారం పూర్తిస్థాయిలో అందరికీ అందుబాటులో ఉండేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సూపర్వైజర్ రాము, నాయకులు శివ,ప్రమీల, స్వరూప,లక్ష్మి,భాగ్య,కిరణ్, పార్వతి, వెంకటేశ్వర్లు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా మండలంలోని పలు గ్రామాల్లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. బోడు, మొక్కంపాడు గ్రామ పంచాయతీలలోని గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే పర్యటించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీసి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని ఎండగడదాం, అంటూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సారథ్యంలో అమలైన పథకాలను ప్రస్తుత పాలన చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిన మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని అని వారు ఆరోపిస్తున్నారు. తమ ఓటు అనే ఆయుధంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ చేతకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని వారు ఆమె ఆరోపిస్తున్నారు. కర్రు కాల్చి వాత పెట్టాలని,మరల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆమె తెలిపింది. పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ ప్రజలను చైతన్యపరిచాలనీ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బానోత్ రామానాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మర వరప్రసాద్,మండల యువ నాయకులు నాగేందర్, గ్రామపంచాయతీ స్థానిక నాయకులు నరసింహారావు, ప్రశాంత్,ఎట్టి ప్రసాద్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### జూనియర్ కాలేజీ విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. కనీసం విద్యార్థులకు తాగడానికి నీళ్లు లేనటువంటి పరిస్థితి ఉందని విద్యార్థులు బయట నుంచి వాటర్ కొనుక్కొని వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇన్ని సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండట కారణంగా విద్యార్థులు వీటిలో చేరడానికి ఎక్కువగా మొగ్గుచూపడం లేదని , సమస్యలను పరిష్కరించని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య చొరవ తీసుకొని జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షాన విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కిషోర్, కళాశాల విద్యార్థులుసుమంత్ ,ప్రవీణ్ ,సురేష్ ,లక్ష్మణ్, మహేశ్వరి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు

### నానో యూరియా పై రైతులకు అవగాహన

### డిసిసిబి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలి తాలు పొంద వచ్చని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్రావు అన్నారు. సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం నానో యూరియా ప్లస్,నానో డిఏపి పై జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు.సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు





### గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### 60వేల ఎకరాలకు నిరివ్వడంతొ తన జన్మ ధన్యమైందన్న ఎమ్మెల్యే

### 1600 క్యూసెక్కుల నీరు వైరా రిజర్వాయర్ కు విడుదల

### జూలూరుపాడు మండల చెరువులకు గోదావరి జలాలు

### వైరా నియోజకవర్గ రైతుల భూములను సస్యశ్యామలం చేస్తామన్న ఎమ్మెల్యే



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – సీతారామ ప్రాజెక్టు ప్రారంభమైన వద్ద నుంచి 100 కిలోమీటర్ల మైలురాయి వద్ద నిర్మించిన రాజీవ్ సాగర్ లింక్ కెనాల్ గేట్లను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఎత్తి నీటిని విడుదల చేశారు. సుమారు 16 వందల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు విడుదల చేశారు. వైరా రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలను 60 వేల ఎకరాలకు నీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తద్వారా వైరా నియోజకవర్గంలోని మండలాల రైతుల భూములు సస్యశ్యామల మవుతాయన్నారు. వైరా రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి నీరు తరలించడం ద్వారా తన జన్మ ధన్యమైందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. రైతుల భూములకు నీళ్లు ఇచ్చిన ఘనత తనకు దక్కుతుందన్నారు. అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జూలూరుపాడు మండల పరిధిలోని చెరువులకు గోదావరి జలాలను పిల్ల కాలువల ద్వారా నింపుతామని ఎమ్మెల్యే అన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి పిల్ల కాలువల నిర్మాణాలు చేపట్టనున్నామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌడం నరసింహారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, దారావత్ రాంబాబు, నవీన్ రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.